19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 18 ఏప్రిల్ 2025



## ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన లారీ

### 20 మందికి గాయాలు

### ఐదుగురి పరిస్థితి విషమం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి జిల్లా) ఏప్రిల్ 17.** పెద్దపల్లి జిల్లాలో గురువారం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. అప్పన్నపేట-అందుగులపల్లి మధ్య రాజీవ్ రహదారిపై ఆర్టీసీ బస్సు,లారీ ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 20 మందికి గాయాలయ్యాయి. వీరిలో ఐదుగురి పరిస్థితి విషమంగా ఉంది. అందుగులపల్లి వద్ద రోడ్డు మరమ్మతులు జరుగుతుండటంతో ఒకవైపు మాత్రమే వాహనాల రాకపోకలకు అనుమతిస్తున్నారు. గోదావరిఖనికి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు పెద్దపల్లి వైపుకు వస్తుండగా, పెద్దపల్లి వైపు నుంచి కరీంనగర్ వైపుకు మట్టి లోడ్ తో తరలి వెళ్తున్న లారీ రెండూ ఢీకొన్నాయి. దీంతో బస్సులో ప్రయాణిస్తున్న

-2లో

### భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా

## భూభారతి చట్టం



**చురకలు ప్రతినిధి, జగిత్యాల/ ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 17 :** రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లా బుగ్గారం, ఇబ్రహీంపట్నం మండలాల్లోని రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన తెలంగాణ భూభారతి చట్టం (భూమి హక్కుల రికార్డు చట్టం)-2025 పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూముల పై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్ పై ఎలాంటి ప్రస్తావన లేదని,

-2లో

### కాంగ్రెస్ పార్టీ అధికారం..

## కార్యకర్తల చెమట కష్టం

- గావ్..గల్లి.. ఘర్ వరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిదాన్..
- రాజ్యాంగాన్ని గౌరవించకుంటే కాంగ్రెస్ పార్టీలో ఉండే అర్హత లేదు
- కాంగ్రెస్ పార్టీ కి నిజమైన వారసులం మనమే.
- కేంద్రంపై పోరాడుతున్న రాహుల్ కు అండగా ఉందాం
- మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి




**చురకలు విలేకరి, రాయికల్, ఏప్రిల్ 17 :** రెండు పర్యాయాలు ఉద్యమ పార్టీకి అవకాశం ఇస్తే ఆశించిన అభివృద్ధి లేక ప్రజల పక్షాన ఉండి పోరాడిన కాంగ్రెస్ కార్యకర్తల చెమట కష్టం నేడు కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. గురువారం రాయికల్ మండలం అల్లిపూర్ గ్రామంలో అఖిల భారత కాంగ్రెస్ పిలుపు మేరకు జై బాపు.. జై భీమ్.. జై సంవిధాన్ కార్యక్రమాన్ని మాజీ మంత్రి తాటి పర్తి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి దారి మధ్యలో సుభాష్ చంద్ర బోస్,చాకలి ఐలమ్మ విగ్రహాలకు పూల మాలలు నాయకులు కార్యకర్తలు అంబేద్కర్, గాంధీజీ చిత్రపటాలు, భారత రాజ్యాంగం చేత పట్టి రాజ్యంగ పరిరక్షణ పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతు కుల మతాలకు అతీతంగా పోరాటం చేయడం తో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన గాంధీజీ, అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగం రక్షించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. బీజేపీ కులం,మతం పేరిట ప్రజల భావోద్వేగాలు రెచ్చగొట్టి ఓట్లు దండుకుంటున్నారు. బీజేపీ చాప కింద నీరులా రాజ్యాంగాన్ని నీరుగార్చుతున్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన కాంగ్రెస్ పార్టీ కుటుంబం మాత్రమేనని గుర్తు చేశారు. అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపర్చిన నిబంధనలతోనే సమాజంలోని అన్ని వర్గాల ప్రజలు హక్కులు,రిజర్వేషన్లు పొందుతున్నారని తెలిపారు. కేంద్రంపై ఒంటరి పోరాటం చేస్తున్న రాహుల్ గాంధీకి అండగా ఉండాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. అభివృద్ధి చేయాలని సంకల్పం ఉంటే పదవి లేకుండా పోరాడుతానని తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నూక పెల్లికి నాలుగువేల

-2లో

### భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా

## భూ భారతి చట్టం

- పెండింగ్‌లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు మోక్షం
- వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్ మ్యూటేషన్ కు భూమి పటం
- 30 రోజులలో భూమి మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 17 :** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం

-2లో

### కటింగులు లేకుండా

## ధాన్యం కొనుగోల్లు

- త్వరలోనే కాలువల పూడికతీత పనులు..
- రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..
- రైతులందరూ ప్రభుత్వ నిబంధనలను పాటించాలి
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు



**చురకలు ప్రతినిధి (పెద్దపల్లి జిల్లా)** కమాన్ పూర్ ఏప్రిల్ 17 : పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల సింగిల్ విండో ఆధ్వర్యంలో గురువారం దేవునిపల్లె, కొదురుపాక, నారాయణపూ ర్, చిన్నకల్వల గ్రామాల్లో స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయరమణ రా వు వరి కొనుగోలు కేంద్రాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ..

-2లో

# ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం

**-పాశిగామ పాఠశాల వార్షికోత్సవంలో జిల్లా విద్యాధికారి రాము**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17 :** ప్రభుత్వంతోపాటు ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమై పురోగతి సాధిస్తాయని జిల్లా విద్యాధికారి కె రాము స్పష్టం చేశారు. జగిత్యాల జిల్లా వెల్గ టూర్ మండలం పాశిగామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం నిర్వహించిన వార్షికోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు.ఈ సందర్భంగా బడిబాటకు సంబంధించి ముద్రించిన కరపత్రాలను స్థానికులతో కలిసి జిల్లా విద్యాధికారి ఆవిష్కరించా రు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయి నుంచే బీటెక్ స్థాయి లోని కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) పై అవగాహన పెంపొం దించేలా విద్యాబోధన సాగిస్తున్నట్లు తెలిపారు. ప్రజల భాగస్వామ్యం తో పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహిం చడం అభినందనీయమన్నారు. పాఠశాలలో విద్యార్థు ల సంఖ్య పెంచేలా విద్యార్థుల్లో దాగి ఉన్న కళా ప్రతిభ, సృజనా త్మకతను వెలికితీయ డానికి ఈ కార్యక్రమాలు దోహద పడతాయ న్నారు. విద్యార్థుల సంఖ్య కనుగుణంగా పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు జిల్లా విద్యాశాఖ తరపున తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని విద్యాధికారి హామీ ఇచ్చారు.తాను కూడా ప్రభుత్వ పాఠశాలలో చదివి ఈ స్థాయికి చేరుకు న్నానని తన బాల్య స్మృతులను నెమరు వేసుకున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే సుశిక్షితులైన ఉపాధ్యాయుల ద్వారా నాణ్యమైన విద్యా బోధన అందుతుందని పేర్కొన్నారు. పాశిగామ ప్రాథమిక పాఠశాల జిల్లాలో ఆదర్శ పాఠశాలగా నిలిచేలా తమ వంతు జిల్లా విద్యాశాఖ నుంచి తగిన తోడ్పాటును అందిస్తామన్నారు. పాఠశాల అభివృద్ధికి లభిస్తున్న ఆదరణ, సహకారం గ్రామస్తుల ఐక్యతకు నిదర్శనమన్నారు. వార్షికోత్సవంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల విద్యార్థులకు తరగ తుల వారీగా ఆకర్షణీయమైన రంగులలో ప్రైవేటుకు దీటుగా ధ్రువపత్రాలను ముద్రించి పంపి ణీ చేశారు. అధికారుల చేతుల మీదుగా తమ పిల్లలకు వీటిని పంపిణీ చేయడం పట్ల తల్లిదం డ్రులు మురిసిపోయారు.పాఠశా ల ప్రధానోపాధ్యాయులు నీలం సంపత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష జిల్లా సెక్టోరల్ అధికారి కొక్కుల రాజేష్, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎన్నం రాంరెడ్డి, ఎంఈఓ బోనగిరి ప్రభాకర్, ఎంపీడీవో వెంకటేశ్వర రావు, ఎంపీఓ జక్కుల శ్రీనివాస్, ఎండపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్,పాఠశాల సహ ఉపా ధ్యాయులు చిప్ప మహేష్, సి ఆర్ పి వైద్య వెంకటేష్, మాజీ సర్పంచ్ బొప్పు తిరుపతి, స్థానిక నాయకులు గోపతి నరేష్, బర్మటి జనార్దన్, కాంద్రపు మహేష్, పందిగిరి రమేష్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం





**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ ఉమ్మడి మండలం గుల్లకోట, రాజారాంపల్లి, రాంనూర్ గ్రామాల్లో గురువారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి గుండాటి గోపికా జితేందర్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, నాయకులతో కలిసి ప్రారంభించారు.రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించుకోవాలన్నారు. రైతులకు ఇలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు కేంద్రాలు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి వైస్ ఛైర్మెన్ గోళ్ళ తిరుపతి, డైరెక్టర్లు, పిఏసిఎస్ చైర్మన్ లు రాంరెడ్డి రత్నాకర్,మండల నాయకులు శైలేందర్ రెడ్డి, గోపాల్ రెడ్డి, ఎండపల్లి,వెల్గటూర్ మండలాల తహశీల్దార్ లు అనిల్ కుమార్ శేఖర్, ఏపిఎం చంద్రకళ, తదిత రులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 17 :** ప్రభుత్వం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని బీర్పూర్ పిఏసిఎస్ చైర్మన్ ముప్పాల రాంచంద్రరావు అన్నారు. గురువారం బీర్పూర్, మోతీనగర్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను తహసీల్దార్ ముంతాజోద్దీన్తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏవో ప్రదీప్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఎస్ఐ రాహుల్, పిఏసిఎస్ సభ్యులు రాములు, కృష్ణారావు, సతీష్, సిఈవో తిరుపతి, మహేష్, రాజు, రైతులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలి

**-జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17:** జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరతగతిన పూర్తి చేయాలని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ కార్యాలయం లో పంచాయితీరాజ్, వైద్యారోగ్య, పశు సంవర్ధ శాఖ, మున్సిపల్ శాఖ అధికారులతో అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గానికి మంజూరైన పల్లెదవాఖానా, బస్తీ దవాఖానాల పనులు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం, పశు దవాఖానాలకు అదనపు గదుల నిర్మాణం, టిఆర్.నగర్లో రూ.3కోట్లతో నిర్మిస్తున్న బాలసదన్ నిర్మాణ పనులు, జగిత్యాల నియోజకవర్గానికి సిఆర్ఆర్ నిధులు రూ.30కోట్ల పనులకు టెండర్ ప్రక్రియ, పనులను త్వరగా పూర్తి చేయడంపై అధికారులతో సమీక్షించారు. అభివృద్ధి పనులను త్వరగా నాణ్యతతో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ ప్రమోద్, ఈఈ లక్ష్మణరావు, జిల్లా సంక్షేమ అధికారి డా.నరేష్, కమిషనర్ స్పందన, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**-నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. నూతనంగా ఎన్నికైన బిజెపి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ప్రమాణ స్వీకారానికి ధన్పాల్ సూర్యనారాయణ, జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ప్రభంజనం సృష్టిస్తుందని రాబోయే రోజుల్లో తెలంగాణలో బిజెపి అధికారం లోకి రావడం ఖాయం అన్నారు. జగి త్యాల జిల్లాలో బిజెపి పార్టీ బలోపేతా నికి జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరు కృషి చేయాల ని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి, మాజీ జిల్లా అధ్యక్షుడు మోరపెల్లి సత్యనారాయణ రావు, పట్టణ అధ్యక్షుడు కొక్కు గంగాధర్, నాయకులు డాక్టర్ రఘు, కన్నం అంజయ్య, వివిధ మండల శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌తోనే సాధ్యం




**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 17 :** కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ఇంటింటికి తీసుకెళ్లాలని కోరుట్ల పట్టణ 2, 3, 4, 16వ వార్డులలో ఆయా వార్డు ఇంచార్జిల ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన వార్డు వార్డులలో ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో నయీమ్, సోగ్రాభి, వార్డ్ ఇంచార్జిలు బలిజ రాజారెడ్డి, పసుల క్రిష్ణ ప్రసాద్, తెడ్డు విజయ్, మోర్తాడ్ లక్ష్మీనారాయణ, ముజిబిత్, వసీద్, అన్నం అనిల్, ఎంబేరి నాగభూషణం, ఆడెపు మధు, జిందమ్ లక్ష్మీనారాయణ, బద్ది మురళి, పేట భాస్కర్, నాజుముద్దీన్, ఎంబేరి సత్యనారాయణ, చిటిమెల్లి రంజిత్, చిట్యాల లక్ష్మీనారాయణ, మ్యాదరి లక్ష్మణ్, కట్కమ్ దివాకర్, షహీద్, మొహ్మద్ షేక్, చిట్యాల అశోక్, సయ్యద్ అజర్, యూట్యూబ్ రాజు, కండ్ల నరేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయ్యాలి

**-ఇబ్రహీంపట్నం మాజీ ఎంపిపి నేరెళ్ళ దేవేంధర్**




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (17) :** రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయ్యలని ఇబ్రహీంపట్నం మండల మాజీ ఎంపీపీ నేరెళ్ళ దేవేంధర్ అన్నారు. గురువారం జగిత్యాల జిల్లాఇబ్రహీంపట్నం మండలం లోని తిమ్మపూర్, తిమ్మపూర్ తండ గ్రామ%శీ% లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం దేవేంధర్ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ ప్రకటనను అంతస్తులును అవకాశాల్లో నూ మానవత్వాన్ని కల్పించడానికి కులమాత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్పూర్తి ని దెబ్బతీస్తు రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మనగాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్పూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు. రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ భోరిగాం రాజు,వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి ,ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీనాయకులు దేశెట్టి రాజరెడ్డి, క్యాతం తిరుపతి, పెంట లింబద్రి, గుమ్మల రమేష్, నాంపల్లి వెంకటాద్రి, నల్ల రామ్ రాజ్ ,వెల్పుల సుగుణ కర్ ,పోనుగంటి వెంకట్ ,నల్ల రామ్ రాజ్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చురకలు విలేకరి, మల్యాల, ఏప్రిల్ 17 :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని రామన్నపేట, నూకపెల్లి ముత్యంపేట ఐకెపి, పిఎసిఎస్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఆరుగాలం రైతులు కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుక వచ్చి మద్దత్తు ధర పొందాలన్నారు. గత ప్రభుత్వం హయంలో ఎన్నడలేని విధంగా పంటకు సరిపడా నీళ్లు అందించినట్టు పేర్కొన్నారు. రెండు లక్షల రుణం మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దేనన్నారు. మద్దుట్ల, తాటిపెల్లి తో పాటు పలు గ్రామాల్లో మల్యాల మార్కెట్ కమిటీ చేర్మెన్ మల్లీశ్వరి శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డిసిఎస్ఓ జితేందర్, తహసీల్దార్ మునిందర్, సింగిల్ విండో చైర్మన్ రామ్ లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నిందితులపై చర్యలు తీసుకోవాలి..

**-బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి**




**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 17:** బిజెపి కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డ నిందితులపై చర్యలు తీసుకోవాలని జాతీయ కార్యవర్గ సభ్యులు గుజ్జుల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. గొల్లపల్లిలో ఆయన మాట్లాడుతూ బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేశ్ ఇంటిపై పార్టీ కార్యకర్తలు కళ్యాణ్ వెంకటేష్ పైన కాంగ్రెస్ నాయకుల భౌతిక దాడులపై తీవ్రంగా ఖండించారు. దాడి చేసిన నింధితులను రిమాండ్ చేయడంలో పోలీసులు జాప్యం ఎందుకు జరుగుతోందని ప్రశ్నించారు.వెంటనే నింధితులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ఫ్యాక్షనిజాన్ని పెంపొందిస్తున్నారని ప్రశ్నించారు. రాజకీయాల్లో ఆరోపణలకు ప్రతి ఆరోపణలను చేయాలి కానీ భౌతిక దాడులకు దిగడం చేయడం హేయమైన చర్య మండిపడ్డారు.కాంగ్రెస్ నాయకులు పథకాల పై ఎలాంటి అవగాహన లేకుండ మాట్లాడుతున్నారు.కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులపై దాడి సిగ్గు చేటన్నారు. రిమాండ్ చేయడంలో పోలీసులు మరింత జాప్యం జరుగుతే తదుపరి కార్యాచరణ రూపొందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధర్మపురి అసెంబ్లీ ఇంఛార్జి కన్నం అంజన్న, అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, పెద్దపల్లి పార్లమెంట్ మాజీ కన్వీనర్ తాడ్వాయి రాంగోపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు మెడవెని శ్రీనివాస్, కస్తూరి మురళీ, తీగల సతీష్ రెడ్డి, సింహాచలం సత్యం, నాయకులు పల్లె మోహన్ రెడ్డి రావు, హనుంతరావు, గుంత సంతోష్, సందవెని లక్ష్మణ్, కొక్కుల బాలకృష్ణ, బీజేవైఎం మండల అధ్యక్షులు లక్కకుల వెంకటేష్, చెవులమద్ది శేఖర్, దుస ప్రశాంత్, బుర్ర తిరుపతి గౌడ్, ఉసుకేమల్ల సత్యం, పోచమల్లు, గొల్లపల్లి రామ్ రెడ్డి, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బయో మైనింగ్ సెంటర్‌ను పరిశీలించిన కమిషనర్



**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్17:** కోరుట్ల పట్టణంలోని కల్లూరు రోడ్డులో గల డంపింగ్ యార్డ్ లో జరుగుతున్న బయో మైనింగ్ డి ఆర్ సి సి డ్రై రిసోర్స్ కలెక్షన్స్ సెంటర్ ను గురువారం కోరుట్ల మున్సిపల్ కమిషనర్ ఎ. మారుతి ప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా బయో మైనింగ్ జరుగుతున్న విధానాన్ని తెలుసుకొని వారికి సలహాలు, సూచనలు ఇచ్చారు. బయోమైనింగ్ ద్వారా డంపింగ్ యార్డ్ లోని చెత్తను ప్రాసెసింగ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్ , ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ మహేష్, బయో మైనింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 17 :** జైన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ చిలుముల లావణ్య లక్ష్మణ్, జైన అధ్యక్షులు సొల్ల నరేష్ లు ప్రారంభించారు. మండలంలోని పెద్ద నక్కలపెట్, రాజారాం ధమ్మన్నపెట్ లలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆమె ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం నిర్వహించే కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మి మద్దతు ధర గ్రేడ్ ఏ 2320 రూపాయలు , సాధారణ రకం 2300 రూపాయలు క్వింటాలుకు పొందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ డైరక్టర్ లు అన్నపురం తిరుపతి దందవేణి గంగమల్లయ్య, తాడుకా తిరుపతి మరియు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సంగ నర్సింహులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మధుకర్ రెడ్డి, రాఫిక్, కషెట్టి రాజేష్, గునిషెట్టి అంజయ్య, నాయకులు వేముల రాజేష్, ఒజ్జల లక్ష్మణ్, ఆశెట్టి శ్రీనివాస్ గుడ్ల రవి మరియువివిధ గ్రామాల నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 17 :** మెట్ పల్లి పట్టణంలో టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు ఆదేశాల మేరకు గురువారం వారి నివాసంలో 2,19,000 రూపాయల విలువ గల సీఎం సహాయ నిధి చెక్కులను లబ్దిదారులకు మెట్ పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అందజేశారు. సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం అని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబ్ పాషా, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతీ,మొగిలి రాజేందర్, రాజు,బోడ రాజు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాల్లోనే..అమ్ముకోవాలి

**-దళారులను నమ్మి మోసపోవద్దు**



**చురకలు ప్రతినిధి (పెద్దపల్లి జిల్లా)కమాన్ పూర్ ఏప్రిల్ 17 :** రైతులు దళారులను నమ్మి మోస పోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల వద్ద వరి ధాన్యం విక్రయించి పూర్తి మద్దతు ధర పొందాలని కమాన్ పూర్ వ్యవసాయ సహకార చైర్మన్ ఇనగంటి భాస్కరరావు సూచించారు. ఈ మేరకు వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో సిద్ది పల్లె , పెంచల పేట రొంపి కుంట నాగారం, గొల్లపల్లి గుండారం సుందిళ్ల చందనాపూర్ ఆయా గ్రామాల్లో వరి కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ సహకార పరమ సంఘం ఈ సందర్భంగా భాస్కర్ రావు మాట్లాడుతూ తూకాల్లో మోసం జరుగకుండా డిజిటల్ మీటర్లు ఏర్పాటు చేశాం. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ ధాన్యం విక్రయించాలన్నారు. ప్రభుత్వం వరి పంటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుంటోంది. ధాన్యం డబ్బును బ్యాంకు ఖాతాలో వేయడంతో పాటు తూకాల్లో ఎలాంటి మోసాలు జరుగకుం డా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. దీనిని అన్నదాతలు అర్థం చేసుకుని ఐకేపీ, వ్యవసాయ సహకార పరపతి సంఘం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాల్లో ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించాలి. ప్రతీ మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల పంటను తరలించేందుకు అయ్యే ఖర్చును తగ్గిచ్చేందుకు కృషి చేస్తోంది అన్నారు. రైతులు దళారుల చేతిలో మోసపోకుండా అధికారులు పకడ్బందీ చర్యలు చేపడుతున్నారు. డిజిటల్ తూకం మిషన్, మద్దతు ధరతో పాటు సకాలంలో రైతులకు డబ్బులు అందిస్తున్నారు. ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికారులు అన్ని చర్యలు తీసుకుంటున్నారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. గతంలో ధాన్యం కొనుగోలు అమ్మకునేందుకు దళారులను ఆశ్రయించడంతో పాటు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దీనిని గమనించిన అధికారు లు, ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. . రైతుల వద్ద నుంచి పట్టాదారు పాస్ పుస్తకం, బ్యాంకు పాస్ బుక్, ఆధార్ నంబర్లను సేకరించి తేమ 17 శాతం వరకు ఉ ంటేనే మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నారు. రైతుల అకౌంట్లలో నాలుగైదు రోజుల్లో నగదు చేరేలా చర్యలు చేపడుతున్నామని భాస్కర్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో డైరెక్టర్ వైనాల రాజు, సిద్ది పల్లె తాజా మాజీ సర్పంచ్ తాటికొండ శంకర్, కార్యదర్శి తిమ్మరాజు సంతోష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ జాబు సతీష్, నాయకులు గడ్డం శ్రీనివాస్, సూచన రవి, సిబ్బంది రవి, రాజు, సాబీర్, తో పాటు రైతులు పాల్గొన్నారు.

# గంభీరావుపేటలో ఉద్రిక్తకు దారి తీసిన ఫ్లెక్సీ వివాదం

**-వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభంలో స్థానిక ఎం ఎల్ ఏ కేటీఆర్ ఫోటో పెట్టలేదని ఆగ్రహించిన బిఆర్ఎస్ నాయకులు**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 :** గంభీరావుపేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో స్థానిక ఎం ఎల్ ఏ కేటీఆర్ ఫోటో పెట్టక పోవడంతో ఆగ్రహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు అక్కడున్న అధికారులను ప్రశ్నించారు, దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఒకరి నొకరు నిందించుకున్నారు. ఈ సంఘటన తీవ్ర ఉద్రిక్తతకు దారి తీసింది. కాంగ్రెస్ పార్టీ నాయకుల తీరుకు నిరసనగా బారీగా బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గంభీరావు పేట పోలీస్ స్టేషన్ కు చేరుకొని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులపై కాంగ్రెస్‌పార్టీ నాయకులు దాడి చేసి కొట్టినారని వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. ఈ సంఘటనతో గంభీరావు పేట పోలీస్ స్టేషన్కు వెళు తున్న ఇతర మండలాల నుంటి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు రాకుండా ఆయా మార్గాల్లో పోలీసులు మోహరించి బిఆర్ఎస్ పార్టీ నాయకులను వెనక్కి పంపిస్తున్నట్లు సమాచారం. బిఆర్ఎస్ పార్టీ నాయకుల పై దాడికి దిగిన కాంగ్రెస్ పార్టీ నాయ కులను,కార్యకర్తలను వదిలి పెట్టి తమ నాయకుని ఫోటో ఫ్లెక్సీలో ఎందుకు పెట్టలేదని ప్రశ్నించిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులను పోలీస్ స్టేషన్లో కూర్చో పెట్టారని ఆరోపిస్తూ బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణులు గంభీరావుపేట పోలీస్టేషన్ కు తరలి వెళ్ళి ఆందోళనకు దిగారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి అభినందన

**-జాతీయస్థాయిలో ప్రతిభ కనబరిచిన శ్రీ చైతన్య విద్యార్థిని అభినందించిన ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని దుంపేటి లాస్య ఇటీవల జరిగిన జాతీయ స్థాయి ఇండియన్ నేషనల్ సెర్చ్ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచినా విద్యార్థిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాఠశాల ప్రిన్సిపాల్ రాజిరెడ్డి అధ్యక్షతన అభినందించి బహుమతిని అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీ యమని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని ప్రోత్సహించిన తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి దుంపేటి లాస్యనీ శ్రీ చైతన్య విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ ,డైరెక్టర్ శ్రీ విద్య,ఎ.జి.యం అన్నపూర్ణ అకాడమిక్ కోఆర్డినేటర్ రాంబాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ విజయ్ కుమార్ ,రవీందర్ మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## చెక్కులు అందజేత ...



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ ఏప్రిల్ 17 :** సింగరేణి సంస్థ జీడీకే 7 ఎల్ఏపి గనిలో ప్రమాదవశాత్తు మరణించిన తిట్ల సత్యనారాయణ హెడ్ ఓవర్ మెన్ కి సంబంధించిన చెక్కులను ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య గురువారం అందజేశారు. మ్యాచింగ్ గ్రాంట్ 10 లక్షలు మరియు ఉద్యోగుల కంట్రిబ్యూషన్ 10,46, 892 రూ.లకు సంబంధించిన చెక్కులను వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ జిగురు రవీందర్, ఎస్ ఓ టు జిఎం ఎం రాముడు, అధికార ప్రతినిధి & డీజీఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, డివైపిఎం శ్యాంప్రసాద్, సీనియర్ ఎస్టేట్ అధికారి జే సునీత, పర్యావరణ అధికారి సురేష్ బాబు మరియు నాయకులు ఎల్ ప్రకాష్ అన్నారావు తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17 :** ఎండాకాలం కాలనీ ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీ యమని ఆర్యవైశ్య మహాసభ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు నల మాచు ప్రభాకర్ పేర్కొన్నారు స్థానిక గురువారం సంతలో ఆర్యవైశ్య మహాసభ 8 ఇంక్లైన్ కాలనీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన చలివేంద్రమును ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వేసవి తాపాన్ని దృష్టిలో పెట్టుకొని సంఘ సభ్యులు చలివేంద్రం ఏర్పాటు చేసినందుకు ముందుకు రావడం అభినందనీయం మజ్జిగను సైతం పంపిణీ చేయడం సంతోషదాయకం అన్నారు భవిష్యత్తులో సైతం మరిన్ని స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అనంతుల రాజు హేమలత మంథని సెంటినరీ కాలనీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ రావికంటి గుండయ్య మంథని ఉపాధ్యక్షులు నాగరాజు సంఘ సభ్యులు అల్లంకి లచ్చయ్య. సుబ్బారావు తాటిపల్లి దేవయ్య చిటుమల రాజేందర్ పైడసతీష్ గుండఅశోక్ చిట్టు మల్ల అభిషేక్ అయితే సత్యనారాయణ శ్రీనివాస్ దొంతుల సురేష్ కోటి రావికంటి కిషన్ కైలాస సాంబమూర్తి రావి కంటి లక్ష్మణ సత్యసాయి సేవా సమితి సభ్యులు కిష్టయ్య మల్లయ్య లక్ష్మీనారాయణ అభిరాము మంజుల రజిత లలిత తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల్లో ఆటపాటలతో విద్యాబోధన

**-ఆరేండ్ల లోపు పిల్లల్ని అంగన్వాడీలో చేర్పించాలి**
**-కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 17 :** అంగన్వాడీ కేంద్రాలలో ఆటపాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్య బోధిస్తున్నామని, వచ్చే విద్యా సంవత్సరంలో ఆరేండ్లలోపు పిల్లలం దరినీ అంగన్వాడీల్లో చేర్పించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ఐసిడిఎస్, కరీంనగర్ రూరల్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో అంగన్వాడీల్లో పూర్వ ప్రాథమిక విద్యకు ఉపయోగించే బోధన ఉపకరణాలను ఎల్ ఎం డి కాలనీలోని దుర్గాబాయి దేశ్ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో ప్రదర్శించారు. ఈ ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంగన్వాడీల్లో ప్రతి నెలా ఏ సిలబస్ బోధించాలో నిర్దిష్టమైన ప్రణాళిక ఉంటుందని అన్నారు. చిన్నా రుల మానసిక పరిపక్వత కోసం ప్రత్యే కంగా సిలబస్ తయారు చేశామని తెలిపారు. అంగన్వాడీ టీచర్లకు నూతన సిలబస్ లో ప్రత్యేక శిక్షణ ఇచ్చామని అన్నారు. ఆటపాటలతో కూడిన అంగ న్వాడీ కేంద్రాల్లో ఆరు సంవత్సరాల లో పిల్లలందరినీ చేర్పించాలని కోరారు. ఈ ప్రదర్శనశాలలో అంగన్వాడీల్లో బోధించే పరికరాలు, నెలవారీగా సిలబస్ వివరాలు, కిచెన్ గార్డెన్ ఆకట్టుకున్నాయి. అనంతరం ఈ ఏడాది పూర్వ ప్రాథమిక విద్య పూర్తి చేసిన చిన్నారులకు జిల్లా కలెక్టర్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, సిడిపిఓ శ్రీమతి, ప్రాంగణం మేనేజర్ సుధారాణి, డిసిపిఓ ఫర్విన్ పాల్గొన్నారు.

# చలో దారుస్సలాంను విజయవంతం చేయండి

**-వక్ఫ్ సవరణ బిల్లు వ్యతిరేక బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరండి**

**-ఎంఐఎం నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్, ఏప్రిల్ 17 :** ఈనెల 19న హైదరాబాద్ మహానగరంలో ఎంఐఎం పార్టీ జాతీయ కార్యాలయం దారుసలాం గ్రౌండ్లో వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు ఆధ్వర్యంలో నిర్వహించే నిరసన భారీ బహిరంగ సభకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని యావత్తు ఎంఐఎం పార్టీ నాయకులు శ్రేణులు పార్టీల కతీతంగా ముస్లింలందరూ ఏకమై, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వానికి తమ నిరసనను తెలిపేందుకు లక్షలాదిగా హాజరై విజయవంతం చేయాలని, ఎంఐఎం పార్టీ నగర అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ గురువారం ఒక ప్రకటనలో పిలుపు నిచ్చారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ భారీ బహిరంగ సభ కు ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు జాతీయ అధ్యక్షుడు మౌలాన ఖాలీద్ సైఫుల్లా రహ్మానీ అధ్యక్షత వహిస్తారన్నారు. ఎంఐఎం అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ పిలుపు మేరకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలోని ఎంఐఎం పార్టీ శ్రేణులు, నాయకులు, అన్ని రాజకీయ పార్టీల నాయకులు, ముస్లిం సంఘాల ప్రతినిధులు, ఉలేమా, హుఫ్ఫాజ్, మస్జిద్ ఇమాం, మౌజన్లు, రాబోయే ముస్లిం పిల్లల భవిష్యత్ కోసం శాంతియుత నిరసన తెలిపేందుకు, లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. దాదాపు 500 వాహనాలలో 3000 మందిని కరీంనగర్ ఉమ్మడి జిల్లా నుంచి తరలించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు.

# తేనెటీగల పెంపకంపై రైతులకు అవగాహన



**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 17 :** వీణవంక మండల కేంద్రంలో ఎస్ ఆర్ యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్ విద్యార్థులు , రైతులకు తేనెటీగల పెంపకం వ్యవసాయాధారిత పరిశ్రమ. రైత్నుల అదనపు అదాయం కోసం తేనెటీగల పెంపకాన్ని చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రాథోడ్ లాల్ రైతులతో మాట్లాడుతూ.. తేనెటీగలు పూలలో మకరందాన్ని తేనెగా మార్చి , తేనెపట్టు అరలలో దానిని నిల్వ చేసుకుంటాయి. తేనెకు దాని ఉత్పత్తులకు మార్కెట్లో గిరాకీ పెరుగుతుండటంతో తేనెటీగల పెంపకం లాభసాటి పరిశ్రమగా మారింది. తేనెటీగల పెంపకం నుండి లభించే విలువైన ఉత్పత్తులలో తేనె , మైనము ప్రధానమైనవి.తేనెటీగల పెంపకానికి కొద్దిపాటి పెట్టుబడి, వనరులు, సమయం సరిపోతుంది. తేనెటీగల పెంపకానికి,మైనం తయారీకి వ్యవసాయ పరంగా కొద్దిపాటి స్థలం సరిపోతుంది. కొద్దిపాటి వనరులు తేనెటీగల పెంపకానికి సరిపోతాయి. పర్యవరణంపై సానుకూల ప్రవాం ఉంటుంది.పూలు పూసే మొక్కలలో పరాగ సంపర్కానికి తేనెటీగలు ఎంతగానో, ఉపయోగపడతాయి. పొద్దుతిరుగుడు తోపాటు, వివిధ రకాల పంటలలో, పండ్ల మొక్కలు, పూల మొక్కలు, ఉల్లి మొక్కలు, జామ చెట్లు వివిధ రకాలైన పూల చెట్లతో అధిక దిగుబడికి తేనెటీగల పెంపకం ఉపయోగపడుతుంది.ఈ విద్యార్థులకు జమ్మికుంట కేవీకే డాక్టర్ మహేష్, విష్ణ వర్ధన్ విద్యార్థులకు ట్రైనింగ్ సమయం లో ఎంతగానో సహకరించారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ భూపాల్ రాజ్,జి శ్రీకర్ రెడ్డి కోఆర్డి నేటర్ ఆర్ ఏ డబ్ల్యు ఈ పి,విద్యార్థులు పంజా ఉదయభాను, డి.లక్ష్మీప్రసన్న ,పి.అమూల్య, హెచ్.వాణి,ఏమ్. అక్షిత, కె ఊర్మిళదేవి, బి శ్రావణి రాథోడ్. రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిపిఎస్‌ను రద్దు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** ప్రభుత్వం గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీంను రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి కోరారు. మల్యాల మండలం రాజారాం ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండపలకల నర్సింగ రావు పదవి విరమణ సన్మాన మహోత్సవానికి ముఖ్యఅతిథిలుగా హాజరై వారు మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న ఐదు డిఏలను ప్రభుత్వం వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సింగ రావు 41 సంవత్సరాలు సుదీర్ఘ ఉపాధ్యాయ వృత్తిలో ఎంతోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారని ప్రతి పాఠశాలలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు తన వంతు కృషి చేశారని అన్నారు. అనంతరం నర్సింగ్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి జయ సింహ రావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజ గోవింద్ రెడ్డి, పిఆర్టీయు టిఎస్ బాధ్యులు ఏవియన్ రాజు, మల్లారెడ్డి, వేణుగోపాలరావు, జమీల్, మహేష్, భూపతి రావు, విష్ణువర్ధన్ రెడ్డి, కిషోర్, ప్రశాంత్ రెడ్డి, రాజేందర్ రావు, విజయ్, వెంకటరమణ, దుబ్బయ్య, సత్యనారాయణరావు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# సాధారణ ప్రసవాలను పెంచాలి



**-జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా. జైపాల్ రెడ్డి**

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 17 :** సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డా. జైపాల్ రెడ్డి అన్నారు. గురువారం ధర్మపురి ఏరియా ఆసుపత్రిని మాతా శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ధర్మపురిలోని గైనకాలజిస్టులు ,మత్తు వైద్య నిపుణులు, డాక్టర్లు, సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ చుట్టుపక్కల ఉన్న వెల్గటూర్, బుగ్గారం మండల పరిసర ప్రాంతాల నుంచి గర్భవతులను ఎక్కువగా సాధారణ ప్రసవాలకు తరలించాలని ఆశా కార్యకర్తలకు, ఏఎన్ఎం లకు నిర్దేశిత లక్ష్యాన్ని విధించారు. గర్భవతిగా నమోదు చేసినప్పటి నుంచే వారిని మోటివేట్ చేయవలెనని సూచించారు. పౌష్టికాహారం తీసుకుంటూ యోగా లాంటి ఎక్సర్సైజులు చేస్తే సాధారణ కాన్పులు సులభమేనని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ రవి, డిసిహెచ్ డాక్టర్ రామకృష్ణ, హెచ్ఈవో రాజేశం ,సూపర్వైజర్ శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 17 :** వీణవంక మండల పరిధిలోని పలు గ్రామంలో ఇటీవల అనారోగ్యానికి గురి అయి చికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వానికి సిఎంఆర్ఎఫ్ కు దరఖాస్తు చేసుకున్న బాధితులకు 43 సీఎంఆర్ఎఫ్ చెక్కులు రాగ వాటి విలువ 15,24000/- రూపాయలు వాటిని హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ప్రణవ్ బాబు స్థానిక నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏక్కటి రఘపాల్ రెడ్డి,ఎండీ సాహెబ్ హుస్సేన్, గంగాడి తిరుపతి రెడ్డి, కొమ్మిడి రాకేష్ రెడ్డి,మాజీ సర్పంచ్ లు మేకల ఎల్లారెడ్డి, చిన్నాల ఐలయ్య, ఈదునూరి పైడి కుమార్, చదువు జైపాల్ రెడ్డి, మోటం శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపులే బీసి గురుకుల డిగ్రీ కళాశాలలో ప్రవేశానికి ఆహ్వానం



**చురకలు ప్రతినిది ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పులే బీసి గురుకుల (పురుషులు) డిగ్రీ కళాశాల ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వీర ప్రభాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. ప్రథమ సంవత్సరం ఆంగ్ల మాధ్యమంలో డిగ్రీ ప్రవేశానికి 2025-2026 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం పూర్తి చేసిన విద్యార్థులు అర్హులు.మా కళాశాల లో ఎంపిసి,ఎంపిసియస్,ఎంయస్టిసియస్,బిజడ్సి ,బీకాం సిఏ,బిఏ(ఈపిహెచ్) కోర్సులు ఉన్నాయి. అర్హులైన విద్యార్థులు వారికి నచ్చిన గ్రూపులో ప్రవేశం పొందుటకు దరఖాస్తులు చేసుకోవచ్చు. అనుభవజ్ఞులైన అధ్యాపకులు, నాణ్యమైన విద్య,ఉచిత వసతులు, ఆధునాతన ల్యాబరేటరీలు, కంప్యూటర్ ల్యాబ్, ఫిజికల్ ఎడ్యుకేషన్ మా ప్రత్యేకతలు. ప్రవేశాలు 16-04-2025 బుధవారం నుంచి ప్రారంభమైనాయి. అర్హులైన (బాలురు మాత్రమే) విద్యార్థులు కళాశాలను సంప్రదించగలరు.లేదా మీ దగ్గర లోని మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:9441338100 8106385402WWWmjptbcwreis.telangana.gov.in, WWW.tgrdc-cetcgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. రెండు ఫోటోలు, రిజిస్ట్రేషన్ ఫీజు 200 రూపాయలు చెల్లించవలసి ఉంటుంది.

## గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం



**చురకలు విలేకరి, గొల్లపల్లి, ఏప్రిల్ 17 :** గొల్లపల్లి మండలం బొంకూరు, వెనుగుమట్ల, శంకర్రావుపేట, వెంగలాపూర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని, దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం త్రివేణి,ఏఎంసీ వైస్ చైర్మన్ రాజిరెడ్డి ,రైతులు, సీసీలు, వివోఏలు,గ్రామ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాలు ప్రారంభం



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం వెంకటాపూర్ గ్రామం లోగురువారంపశు వులకుఉచిత గాలికుంటు నివారణ టీకాలువేసే కార్యక్రమాన్ని వెల్గటూర్ వ్యవ సాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గోపిక జితేందర్ రెడ్డి ప్రారంబించారు.75 ఆవులు, ఎద్దులు, 35 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు. కార్యక్రమం లో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్ సప్ప లింగన్న,వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ నరేష్,డా,పి. శ్రీప్రియ, వైద్య సిబ్బంది,మాజీ సర్పంచ్ రాందేని రమాకోటయ్య శంకరయ్య, శ్రీనివాస్ తదితరు లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

**-చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 17 :** రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. కొడిమ్యాల మండల కేంద్రంలో ప్రాథమిక సహకార సంఘం, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను గురువారం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ ఎటువంటి కట్టింగ్ లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు.కెసిఆర్ అధికారంలో వున్నపుడు వరి వేస్తే ఉరి అన్నారు. కానీ మన ప్రజా ప్రభుత్వంలో సన్న వడ్లకు క్వింటాల్ కి 500 బోనస్ ఇస్తూ రైతులకు ప్రోత్సాహం ఇస్తోందన్నారు గతంలో నియోజకవర్గం లోని రైతుల కష్టాలు తెలిసిన వ్యక్తిగా ఒక్క గుంట కూడా ఎండకుండా సాగునీరు అందించామన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ మెన్నేని రాజనర్సింగరావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి, ముత్యం శంకర్, పిడుగు ప్రభాకర్ రెడ్డి,గాజుల అజయ్ గౌడ్ , కొండూరి రాజేష్, వినోద్ రెడ్డి, పాశం కిషన్, తదితరులు పాల్గొన్నారు.

# దుబాయి హతుల వారసులకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు

**-జపాన్ పర్యటన నుంచి స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి**

**-మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించాలని అధికారులను ఆదేశించిన సీఎం**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** ఇటీవల దుబాయిలో హత్యకు గురైన ఇద్దరు తెలంగాణ యువకుల కుటుంబ సభ్యులకు ఔట్ సోర్సింగ్ లో ఉద్యోగాలు ఇవ్వాలని జపాన్ పర్యటన నుంచి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారని తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే అనిల్ ఈరవత్రి తెలిపారు. నిర్మల్ జిల్లా సోన్ మండల కేంద్రానికి చెందిన అష్టపు ప్రేమ్ సాగర్ తో పాటు, జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దమ్మన్నపేట కు చెందిన స్వర్గం శ్రీనివాస్ లు దుబాయి లో హత్యకు గురైన విషయం తెలిసిందే. దుబాయి నుంచి మృత దేహాలను త్వరగా స్వదేశానికి తెప్పించడానికి చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దుబాయి లోని భారతరాయబార కార్యాలయానికి, ఢిల్లీ లోని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖకు లేఖలు రాశారు. ఎన్నారై అద్వయిజరీ కమిటీ చైర్మన్ డా. బిఎం వినోద్ కుమార్ బృందం, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డిలు మృతుల కుటుంబాలను పరామర్శించారు.



# కేసీఆర్ పాలన స్వర్ణయుగం.. రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగం

**-హుజురాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి ఎల్కతుర్తి బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలించిన కొప్పుల**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 17 :** ప్రజలకు అభివృద్ధి సంక్షేమ పథకాలు విస్తృతంగా అందించి సి ఎం కేసీఆర్ తెలంగాణ ను స్వర్ణయుగం లాంటి పాలన అందిస్తే.. కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన చీకటి యుగాన్ని తలపిస్తోందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. ఎల్కతుర్తి మండల కేంద్రంలో గురువారం సి ఎం కేసీఆర్ ఏప్రిల్ 27 న పాల్గొనే బీ ఆర్ ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లు హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కొప్పుల ఈశ్వర్ విలేకరులతో మాట్లాడారు. నాడు కేసీఆర్ రాష్ట్ర సంపదను పెంచి ప్రజలకు పంచారని, ప్రజలు అడగకున్నా.. ఎన్నికల్లో హామీ ఇవ్వని పథకాలు కూడా అమలు చేసారని ప్రశంసించారు. ఏళ్లకేళ్లుగా రైతాంగం ఎదుర్కొన్న విద్యుత్ కొరత, గోదావరి జలాల సమస్యను కేసీఆర్ పరిష్కరించి చరిత్ర సృష్టించారని, కాళేశ్వరం ప్రాజెక్టుతో గోదావరి జలాలు పొలాలకు మళ్లించి భగీరథుడయ్యాడని అన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో, సంక్షేమ పథకాల్లో కేసీఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపారని, ప్రపంచమంతా తెలంగాణ వైపు చూసేలా చేసారని, కేసీఆర్ పాలనలో రైతులు కంటినిండా నిద్రపోయారని అన్నారు. కానీ నేడు రైతాంగం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడిందని, రాష్ట్రాన్ని దివాళా తీయించారని, ప్రజలు మళ్ళీ కేసీఆర్ ఎప్పుడు వస్తారా? అని చూస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి జనాల్లో విశ్వాసం పోయిందని, ఇక పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు.

**ఇది గులాబీ పండుగ.. : ఎమ్మెల్యే సతీష్ కుమార్**

ఎల్కతుర్తి లో ఏప్రిల్ 27న కేసీఆర్ రాకతో జరిగేది గులాబీ పండుగ అని, ప్రజలు డప్పు చప్పుళ్లతో, పాటలతో.. నృత్యాలతో, బతుకమ్మలతో, కోలాటాల తో, నాగళ్ళతో, బోనాలతో పండుగ ను తలపించే విధంగా తరలిరానున్నారని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ అన్నారు. కేసీఆర్ ను చూసేందుకు, అయన ప్రసంగం వినేందుకు, బి ఆర్ ఎస్ పార్టీ 25 ఏళ్ల పండుగలో పాల్గొనేందుకు ప్రజలు ఎంతో ఆసక్తితో ఉత్సాహంగా ఉన్నారని తెలిపారు. మార్పు అని నమ్మి ఓటు వేసినందుకు తమను నట్టేట ముంచారని ప్రజలకు అర్థమైందని, ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ మోసం చేసిందని విమర్శించారు. ప్రజల సమస్యలు వినే పరిస్థితి కాంగ్రెస్ నాయకులకు లేదని, రాష్ట్రాన్ని కుక్కలు చింపిన విస్తరిలా కాంగ్రెస్ నేతలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఏప్రిల్ 27 న జరిగే సభ పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ కు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని, ప్రజలకు మజ్జిగ, తాగునీరు అందిస్తామని తెలిపారు. ప్రజలను క్రమ పద్దతిలో నడిపించేం దుకు వాలంటీర్లను నియమించామని వివరించారు. ప్రతి గ్రామం నుండి పల్లె నుండి జనం కదలాలని అయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అక్రమ పట్టాలపై విచారణ చేపట్టాలి

**-రెవెన్యూ రికార్డుల్లో విస్తీర్ణం సవరణ చేయాలి**

**-కలెక్టర్ కు నాగునుర్ వాసుల వినతి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 17 :** జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునుర్ శివారులోని 158 సర్వే నంబర్లో, లచ్చక్కపేట గ్రామ శివారులోని 18 సర్వే నంబర్లలో గల రెవెన్యూ రికార్డులైన సెత్వార్, ఖాస్రా ప్రకారం కాకుండా మొఖాపై విస్తీర్ణం తప్పుగా నమోదయిందని రెవెన్యూ రికార్డుల్లో విస్తీర్ణం సవరణ చేయాలనీ గ్రామస్థులు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.గ్రామస్థుల కథనం ప్రకారం 158 సర్వే నంబర్లో 3.32 ఎకరాల భూమి ఉండగా 1981-82లో 0.25 గుంటల భూమి రోడ్లు భవనాల శాఖ వారు భూసేకరణచేసి రోడ్డు నిర్మాణం చేశారని మిగతా 3. 07 గుంటల భూమిలో ఎస్సిలకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టి వారికీ అప్పజెప్పారని వివరించారు. 2017 లోజరిగిన భూ ప్రక్షాళనలో ఇద్దరు వ్యక్తులు ఒక్కొక్కరికీ 8 గుంటల చొప్పున 16 గుంటల కు పట్టాధారు పాసుబుక్కులు పొందారని తెలిపారు. వీరు చుట్టుపక్కల రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని వాపోయారు. రెవెన్యూ రికార్డుల ప్రకారం 3.37 గుంటాల భూమి రోడ్డుకు, ఎస్సిలకు ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించుకుంటే కొత్తగా మరో 16 గుంటల భూమి ఎక్కడి నుండి వచ్చిందని, లచ్చక్కపేటలోని 18 సర్వే నంబర్లో రోడ్డు కింద పోయిన 8 గుంటల భూమికి పట్టాధారు పాసు బుక్కులు ఎలా జారీ చేశారాని దీంతో గ్రామంలో ఇబ్బందులు తలెత్తాయని గ్రామస్థులు వాపోతున్నారు. వాటిపై సమగ్ర విచారణ జరిపి రైతులకుఎలాంటి గొడవలు లేకుండా రెవెన్యూ రికార్థులను సరి చేసి మాకు న్యాయం చేయాలనీ రెండు గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ ను కోరుతున్నారు.

# కులాల మధ్య చిచ్చుపెట్టేది బిజెపి పార్టీ



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17 :** కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టేది బిజెపి మరియు టిఆర్ఎస్ పార్టీ అని కమాన్ పూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు, సింగల్ విండో చైర్మన్ ఇనగంటి భాస్కరరావు అన్నారు, కమాన్ పూర్ మండలం పెంచికలపేట గ్రామంలో గురువారం జై బాబు, జై భీమ్, జై సంహిదాన్ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వైనాల రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నినాదాలు చేస్తూ పెంచల పేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తిరగడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని తారుమారు చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా బీజేపీ ప్రభుత్వం కుల మతాల మధ్య చిచ్చు పెట్టేందుకే పూనుకున్నదని అన్నారు. భారతదేశంలో సంక్షేమ పథకాలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రముఖ యూనివర్సిటీలను ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని అన్నారు. ప్రతి ఒక్కరూ అంబేద్కర్ గాంధీ మార్గంలో నడవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చొప్పరి శేఖర్ ,ఇరుగురాళ్ల శేఖర్, అనవేన వేణు, కూచన రవి, తదితరులు పాల్గొన్నారు.

# క్షతగాత్రులకు పూర్తిస్థాయిలో చికిత్స అందజేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17 :** రాజీవ్ రహదారి పై జరిగిన ప్రమాద బాధితులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స అందించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.గురువారం సాయంత్రం పెద్దపల్లి మండలం అప్పన్నపేట - అందుగులపల్లి శివారులో రాజీవ్ రహదారి పై ఆర్టిసి బస్సు , లారీ ఢీ కొట్టగా, ప్రమాదంలో గాయపడిన 29 మందిని జిల్లా ఆసుపత్రిలో అడ్మిట్ చేయగా, బాధితులందరికీ ఫస్ట్ ఎయిడ్ పూర్తి చేసి, అవసరమైన వారికి ఇన్ పేషెంట్ సేవలు అందిస్తుందని తెలిపారు.ప్రమాదానికి గురైన బాధితులకు జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శ్రీధర్, మరో 10 పదిమంది వైద్య బృందం సకాలంలో అటెండ్ కావడంతో ఎటు వంటి ప్రాణ నష్టం జరగలేదని, ప్రమాద బాధితులకు సత్వరమే మెరుగైన చికిత్స అందించిన వైద్య బృందాన్ని అభినందిస్తున్నట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తప్పవు

**-మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్**

**చురకలు విలేకరి, కోరుట్ల, ఏప్రిల్ 17 :** ప్లాస్టిక్ వాడితే చట్టపరంగా చర్యలు తప్పవని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ అన్నారు. గురువారం మున్సిపల్ ప్రత్యేక అధికారి బి. ఎస్ లత, మున్సిపల్ కమీషనర్ ఎ. మారుతి ప్రసాద్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోనీ టిఫిన్ సెంటర్లు ఇతర దుకాణాలలో సిబ్బంది ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. హోటళ్లల్లో,




దుకాణాల్లో వినియోగిస్తున్న సింగల్ యూస్ ప్లాస్టిక్ ను స్వాధీనం పరుచుకొని సుమారుగా రూ.12000 జరిమానాలు విధించడంతో పాటు బట్ట సంచులు వాడాలని తెలిపారు. అనంతరం మున్సిపల్ కమీషనర్ మారుతి ప్రసాద్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలని, లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేస్తామన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ బాలె అశోక్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ జి.మహేష్, జగదీష్ మున్సిపల్ సిబ్బంది, జవాన్లు పాల్గొన్నారు.

# భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా భూ భారతి చట్టం

**-భూ భారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**




**చురకలు విలేఖరి, తిమ్మాపూర్ ఏప్రిల్ 17 :** భూ సమస్యల పూర్తి పరిష్కారమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం నూతన ఆర్వోఆర్ భూ భారతి చట్టం రూపకల్పన చేసిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. భూ భారతితో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న భూసమస్యలు పరిష్కారం కానున్నాయని అన్నారు. గురువారం తిమ్మాపూర్ మండలంలోని తిమ్మాపూర్ రైతు వేదికలో, గన్నేరువరంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన భూభారతి చట్టం అవగాహన కార్యక్రమాల్లో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ తో కలిసి పాల్గొన్నారు. భూ భారతి చట్టంలోని వివిధ అంశాలను కలెక్టర్ రైతులకు, ప్రజలకు ఒక్కొక్క సెక్షన్, అంశం వారీగా ద్వారా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ప్రభుత్వం రూపొందించిన భూ భారతి (రికార్డు ఆఫ్ రైట్స్ ఇన్ ల్యాండ్) చట్టం 2025 అమల్లోకి వచ్చిందని అన్నారు. ముందుగా రాష్ట్రంలోని 4 మండలాలలో పైలెట్ ప్రాజెక్టు కింద ఈ చట్టం అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ చట్టంపై రైతులకు అవగాహన కల్పించేందుకు కరీంనగర్ జిల్లాలో ఏప్రిల్ 17 నుంచి ఏప్రిల్ 30 వరకు ప్రతి మండల కేంద్రంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం ఏ సమస్యను ఏ అధికారి ఎన్ని రోజులలో పరిష్కరించాలి. అది పరిష్కారం కాకుంటే ఎవరికి అప్పీల్ చేయాలనే దానిపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేసిందని తెలిపారు. సీసీఎల్ఏ కు వెళ్లే అవసరం లేకుండా జిల్లా స్థాయిలోనే భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రెవెన్యూ డివిజన్ అధికారికి, కలెక్టర్ కు అధికారాలు కల్పించారని తెలిపారు. భూ సమస్యలు పరిష్కరిస్తూ అధికారులు జారీ చేసిన ఉత్తర్వులపై అభ్యంతరాలు ఉంటే భూ భారతి చట్టం ప్రకారం అప్పీల్ చేసుకునే అవకాశం కూడా ఉందని తెలిపారు. రెవెన్యూ డివిజన్ అధికారి నిర్ణయం సరైంది కాదని భావిస్తే కలెక్టర్ వద్ద, కలెక్టర్ నిర్ణయంపై అభ్యంతరం ఉంటే భూమి ట్రిబ్యునల్ వద్ద అపీల్ చేసుకోవచ్చని అన్నారు. గతంలో ధరణి వ్యవస్థ ఉన్నప్పుడు ఏదైనా అభ్యంతరాలు ఉంటే సివిల్ కోర్టుకు మాత్రమే వెళ్లాల్సి ఉండేదని, నేడు ఆ అవసరం లేకుండా అప్పీల్ వ్యవస్థకు అవకాశం కల్పించిందని అన్నారు. గతంలో తహసిల్దార్ స్థాయిలో పరిష్కారం అయ్యే చిన్న సమస్యలు కూడా కలెక్టర్ దగ్గరికి వచ్చేవని అన్నారు. వేల సంఖ్యలో దరఖాస్తులు ఉండడంవల్ల పరిష్కరించడంలో జాప్యం జరిగేదని తెలిపారు. భూభారతి ద్వారా కిందిస్థాయి అధికారులకు కూడా బాధ్యతలు అప్పగించారని, దీనివల్ల చిన్న సమస్యలు మండల స్థాయిలోనే త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రతి గ్రామంలో రెవెన్యూ రికార్డులు తయారు చేసి, ప్రతి సంవత్సరం గ్రామాలలో రికార్డు డిస్ ప్లే చేయడం జరుగుతుందని అన్నారు. రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రతి గ్రామంలో గ్రామ పరిపాలన అధికారులను నియమించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. మనిషికి ఆధార్ కార్డు లాగా భూమికి భూదార్ సంఖ్య కేటాయింపు ప్రణాళిక చేస్తుందని, దీని ద్వారా భూ ఆక్రమణలకు చెక్ పెట్టవచ్చని అన్నారు. ప్రస్తుతం ధరణి లో ఉన్న భూ రికార్డులు భూ భారతి చట్టంలో కొనసాగుతాయని తెలిపారు. భూ హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు అర్హులైన వారు జిల్లాలో నూతన చట్టం అమల్లోకి వచ్చిన ఏడాదిలోగా దరఖాస్తు చేసుకోవాలని, ఆ దరఖాస్తులను పరిశీలించి రెవెన్యూ డివిజన్ అధికారి, జిల్లా కలెక్టర్ ఒక నిర్ణయం తీసుకుంటారని అన్నారు. దరఖాస్తుదారునికి ఏమైనా అభ్యంతరాలు ఉంటే కలెక్టర్, భూమి ట్రిబ్యూనల్ లో అప్పీల్ చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు. భూ భారతి పోర్టల్ లో ఎకరం భూమి మ్యూటేషన్ కోసం 2500 రూపాయల ఫీజు చెల్లించాలని, దరఖాస్తు తో పాటు వారసత్వ ఒప్పంద పత్రం లేదా వీలునామా కాపీ, నిర్దేశించిన తేదీ నుంచి భూమి సర్వే పటం జత చేయాలని, ఈ దరఖాస్తుల పై తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేపట్టి నిర్ణయం తీసుకుంటారని అన్నారు. గడువు తర్వాత ఆటోమేటిక్ గా మ్యూటేషన్ జరుగుతుందని అన్నారు. పెండింగ్ లో ఉన్న సాధా బైనామా పరిష్కారం కోసం భూ భారతి చట్టంలో ప్రభుత్వం అవకాశం కల్పించిందని అన్నారు. పిఓటి, ఎల్.టి.ఆర్, సీలింగ్ చట్టాల ఉల్లంఘనలు లేని దరఖాస్తులను క్రమబద్ధీకరణ చేసే నాటికి స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు , 100 రూపాయల అపరాధ రుసుం వసూలు చేసి సర్టిఫికెట్ జారీ చేస్తారని అన్నారు. హక్కుల రికార్డులు వివరాలను నమోదు చేసి పాసు బుక్ జారీ చేస్తారని అన్నారు. వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ ఒకే రోజు ఉంటాయని అన్నారు. కొనుగోలు, దానం, తనఖా, బదిలీ, భాగం పంపకాల ద్వారా భూమిపై హక్కులు సంక్రమిస్తే తహసిల్దార్ రిజిస్ట్రేషన్ చేసి హక్కుల రికార్డులు మార్పులు చేసి పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేస్తారని తెలిపారు. 300 రూపాయల ఫీజుతో పాస్ బుక్ జారీ చేస్తారని అన్నారు. భూ భారతి చట్టం పై ఏమైనా సందేహాలు ఉంటే తీర్చడానికి అధికారులు ఎప్పుడూ సిద్ధంగా ఉంటారని అన్నారు. దరఖాస్తుదారులకు అవసరమైన ఉచిత న్యాయ సలహాను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి మహేశ్వర్, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్య లక్ష్మి, తహసీల్దార్లు, వివిధ వర్గాల ప్రజలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# మా అమ్మకు,,, నానమ్మ,తాతయ్య అసలు నచ్చరు,,,,!

**-వాట్సప్ ఫేస్బుక్‌లలో తెగ వైరల్ అవుతున్న ఓ అమ్మాయి చెప్పిన జవాబు**




'మా అమ్మకు.. నానమ్మ, తాతయ్య అస్సలు నచ్చరు'..! ఎగ్జాంలో ప్రశ్నకు ఓ విద్యార్థి సమాధానం..

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట ఏప్రిల్ 17 :** నేటి సమాజంలో మానవత్వ విలువలను తెలుసుకోవడానికి ఓ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నిర్వాహకులు కొచ్చన్ పేపర్లో మీ అమ్మకు నచ్చనిది ఏమిటని ప్రశ్నించగా ఆ అమ్మాయి ఉన్నది ఉన్నట్లుగా మా అమ్మకు,,,,,నానమ్మ తాతయ్య అసలు నచ్చదు,,,,,!అని ఆన్సర్ చేసింది. ఆ అమ్మాయి అభిప్రాయాన్ని ఇంగ్లీష్ మీడియం పాఠశాల బయట పెట్టడంతో వాట్సఅప్ ఫేస్బుక్లలో పాఠశాల క్వశ్చన్ అమ్మాయి చెప్పిన ఆన్సర్ తెగ వైరల్ అవుతుంది. పెద్దలు అన్నట్లుగానే పిల్లలు కాదు వారు చిచ్చర పిడుగులు వారు ఇంట బయట నిశితంగా పరిశీలిస్తున్నట్లు ఈ కొచ్చిన్స్‌కి ఈ ఆన్సరే చెప్పకనే చెబుతుంది. మానవత్వం చూడు,,,,మంచుకైనా లేదు చూడు,,,,,,, అంటూ నేటి సమాజం ఉందని అట్లా ఉండకూడదని అందె శ్రీ రచించి రాసి పాడిన పాట ద్వారా చెప్పుకొచ్చారు. మానవులందరూ ఒకరితో ఒకరు ప్రేమ, కరుణ మరియు సానుభూతితో వ్యవహరించడమే మానవత్వం.

# ఆర్జీ 3 ఏరియాలో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తాం




**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 17 :** సింగరేణి సంస్థ ఆర్.జి త్రీ ఏరియాలోని కార్మికుల వాడల్లో మరియు పలు సమస్యలను పూర్తిస్థాయి లో పరిష్కరిస్తామని ఆర్జీ3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అన్నారు. గురువారం రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలో గుర్తింపు సంఘం అయినటువంటి సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులతో గురువారం జి.యం. కార్యాలయంలో ఏరియా స్థాయి నిర్మాణాత్మక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఏరియాకు సంబంధించిన పలు అంశాలపై రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లతో గుర్తింపు సంఘం బ్రాంచ్ కార్యదర్శి ఎం.రామ చంద్రారెడ్డి,ఇతర సభ్యులు చర్చించారు. ఈ సమావేశంలో భాగంగా ఓసిపి-2 ఇ.పి.ఆపరేటర్స్ ఉద్యోగులకు విశ్రాంతి గది నిర్మించడం, ఓసిపి-2 నందు నూతన మరుగుదొడ్లు, సెప్టిక్ ట్యాంకు నిర్మించడం,ఓసిపి-1, ఓసి పి-2 ఉపరితల గనులలో భారీ యంత్రాల ఎ.సి.లు మరమ్మతు చేయించడం, ఎస్.ఎం.ఎస్. ప్లాంట్ నుండి ఓసిపి-1 లారీ చెక్ పోస్ట్ వరకు గల రోడ్డు వెడల్పు చేయడం, ఓసిపి-1 లోని ఫేస్-2 కార్యాలయాన్ని వాడుకలోకి తీసుకురావడం, అడ్రియాల లాంగ్ వాల్ గని నందు విధులు నిర్వహిస్తూ అండర్ గ్రౌండ్ అన్ ఫిట్ అయినా ఉద్యోగులకు సర్ఫేస్ కి ట్రాన్స్ఫర్ చేయడం, ఉపరితల గనులలో చలువ పందిళ్లు వేయడం, అడ్రియాల లాంగ్ వాల్ గని 3(ఎ) సీమ్ కు వెళ్లే లైట్ వెహికిల్ వాహనాలకు దారిని ఏర్పాటు చేయడం, సెక్యూరిటీ గార్డులు విధులు నిర్వహించే పోస్టులకు షెల్టర్ ఏర్పాటు చేయడం, బెల్ట్ సైడ్ పని స్థలాలలో లైటింగ్ ఏర్పాటు చేయడం, సెంటినరీ కాలనీ ఉద్యోగుల నివాస గృహాలకు రోజూ నీటి సరఫరా చేయడం, రాం నగర్ వైపు రుద్రమదేవి క్రీడా ప్రాంగణంకు నిర్మించిన ప్రహారీ గోడ వెంబడి డ్రైనేజీ కాలువ నిర్మిం చడం లాంటి పదకొండు అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా జి.యం. లు మాట్లాడుతూ ఏరియా పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారుల ద్వారా వివరాలను సేకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో స్ట్రక్చరల్ కమిటీ సభ్యులు జూపాక రాంచందర్, డి.తిరుపతి రావు, ఎస్.విజయ్ రాఘవ, ఇంచార్జ్ ఎస్వోటుజిఎం బి.వి. సత్య నారాయణ,ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజ శేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కె.చంద్రశేఖర్, కాశీ విశ్వేశ్వర రావు,బి.సుదర్శనం, బి.రాజేంద్రకుమార్,కె.వి.రామారావు,ఉదయభాస్కర్, అధికారులు మతీన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.